ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం

స్మార్ట్ ఎడిషన్
Evening 6PM

సంపుటి (Volume): 1 + సంచిక (Issue): 44 + Published From: నంద్యాల (Nandyal) + పేజీలు : 3 + https:www.prajarepublic.com + వెల - 1/-   సోమవారం 23 సెప్టెంబర్ 2024

RNI No: APTEL/2023/87888   Andhrapradesh, Telangana, Kurnool, Vijayawada, Vishakapatnam, Tirupati, Ananthapuram, Rajamahedravaram, Guntur, Nellore, Srikakulam, Thadepallegudem, Kadapa, Ongole


## శ్రీవారి లడ్డూ ప్రసాదం.. ఇకపై ఎలాంటి అనుమానాలు వద్దు: తితిదే



(రిపబ్లిక్ న్యూస్), సెప్టెంబర్ 23...శ్రీవారి ఆలయంలో జరిగిన దోషాలకు ప్రాయశ్చిత్తంగా శాంతి హోమం చేసినట్లు తితిదే అధికారులు తెలిపారు. లడ్డూ ప్రసాదంపై ఇకపై ఎలాంటి అనుమానాలు వద్దని స్పష్టం చేశారు. తిరుమల: శ్రీవారి ఆలయంలో జరిగిన దోషాలకు ప్రాయశ్చిత్తంగా శాంతి హోమం చేసినట్లు తితిదే ఈవో శ్యామలరావు తెలిపారు. ఆలయంలో శాంతి హోమం, పంచగవ్య ప్రోక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమాల అనంతరం ఈవో, ఆలయ అర్చకులు మీడియాతో మాట్లాడారు. ఆలయంలోని అన్ని విభాగాల్లో ప్రోక్షణ కార్యక్రమాలు చేసినట్లు ఆలయ ప్రధానార్చకులు వేణుగోపాల దీక్షితులు తెలిపారు. స్వామి వారికి మహా నైవేద్యం పూర్తి చేసినట్లు తెలిపారు. ప్రసాదాల తయారీ కేంద్రాల్లో ప్రోక్షణ చేస్తున్నామన్నారు. దోషం కలిగిందన్న భావన లేకుండా ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. చివరిగా పూర్ణాహుతి కార్యక్రమంతో అన్ని దోషాలు తొలగుతాయని తెలిపారు. భక్తులెవరూ ఆందోళన చెందవద్దన్నారు. ఇదీ చదవండి: తిరుమలలో అపచారంపై సిట్"ఇటీవల జరిగిన దోషాలు తొలగిపోవాలని శాంతి హోమం చేశాం. పవిత్రోత్సవాలకు ముందే నెయ్యి మార్చేశాం. లడ్డూ ప్రసాదం విషయంలో ఇకపై ఎలాంటి అనుమానాలొద్దు. పవిత్రోత్సవాల ముందు జరిగిన దోషం.. పవిత్రోత్సవాలతో పోయింది. మార్చిన నెయ్యితోనే ఆ తర్వాత ప్రసాదాలు త-యారుచేశాం. తెలిసీ తెలియక జరిగిన దోషాలు శాంతిహోమం, ప్రోక్షణతో తొలగుతాయి" అని వేణుగోపాల దీక్షితులు అన్నారు.--------

## మాదాపూర్ హైడ్రా కూల్చివేతలు




మాదాపూర్: రిపబ్లిక్ న్యూస్), సెప్టెంబర్ 23... హైదరాబాద్లో ఆక్రమణల కూల్చివేతలు కొనసాగుతున్నాయి. మాదాపూర్లో అక్రమ నిర్మాణాలను హైడ్రా కూల్చివేస్తోంది. కావూరి హిల్స్లోని పార్కు ప్రాంతంలో ఆక్రమణలను అధికారులు తొలగిస్తున్నారు.

పార్కులో ఏర్పాటు చేసిన స్పోర్ట్స్ అకాడమీపై గత కొంతకాలంగా కావూరి హిల్స్ అసోసియేషన్ ఫిర్యాదు చేస్తోంది. ఈ క్రమంలో సోమవారం ఉదయం అకాడమీ నిర్మాణాలను తొలగించారు. అనంతరం అక్కడ కావూరి హిల్స్ పార్కు అని బోర్డు ఏర్పాటు చేశారు. మరోవైపు దీనిపై స్పోర్ట్స్ అకాడమీ నిర్వాహకులు స్పందించారు. కావూరి హిల్స్ అసోసియేషన్ తమకు 25 ఏళ్లకు లీజుకు ఇచ్చిందన్నారు. ఆ గడువు ముగియక ముందే నిర్మాణాలను అన్యాయంగా తొలగిస్తున్నారని అరోపించారు. హైడ్రా

## దుర్గం చెరువు ఎఫ్టీఎల్ పరిధిపై హైకోర్టులో విచారణ

### దుర్గం చెరువు ఎఫ్ఎల్ నిర్దరణ శాస్త్రీయంగా జరగలేదంటూ పలువురు దాఖలు చేసిన పిటిషన్లపై తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది.

హైదరాబాద్: (రిపబ్లిక్ న్యూస్), సెప్టెంబర్ 17. దుర్గం చెరువు ఎఫ్టీఎల్ నిర్ధరణ శాస్త్రీయంగా జరగలేదంటూ పలువురు దాఖలుచేసిన పిటిషన్లపై తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. ఎల్టీటీఎల్ బాధితుల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. వారంలోపు చెర-ువుల పరిరక్షణ కమిటీ ముందు హాజరై అభ్యంతరాలను చెప్పాలని బాధితులకు సూచించింది. 6 వారాల్లోపు ఎఫ్ఎల్ పరిధిని నిర్ధారించాలని హైకోర్టు ఆదేశించింది. అప్పటి వరకు అక్కడ ఎలాంటి కూల్చివేతలు చేపట్టబోమని జీహెచ్ఎంసీ తెలిపింది. రికార్డుల ప్రకారం



దుర్గం చెరువు ఎఫ్ఎల్ 65 ఎకరాలు మాత్రమే ఉందని.. అధికారులు 160 ఎకరాలు అని చెప్పడం సరైందని పిటిషనర్ల తరఫు న్యాయవాదులు

## మారేడుమిల్లి టూర్లో విషాదం.. ఇద్దరు వైద్యవిద్యార్థుల మృతదేహాలు లభ్యం





(రిపబ్లిక్ న్యూస్), సెప్టెంబర్ 23...అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి విహారయాత్రకు వెళ్లినవారిలో ఇద్దరు మృతిచెందారు. ముగ్గురు వైద్య విద్యార్థులు గల్లంతు కాగా.. సోమవారం ఉదయం ఇద్దరి మృతదేహాలు లభ్యమయ్యాయి..మారేడుమిల్లి: అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి విహారయాత్రకు వెళ్లినవారిలో ఇద్దరు మృతిచెందారు. ముగ్గురు వైద్య విద్యార్థులు గల్లంతు కాగా.. సోమవారం ఉదయం ఇద్దరి మృతదేహాలు లభ్యమయ్యాయి. పార్వతీపురం జిల్లా బొబ్బిలికి చెందిన కొసిరెడ్డి సౌమ్య (21), బాపట్లకు చెందిన బి. అమృత (21) మృతదేహాలను గుర్తించారు. ప్రకాశం జిల్లా మార్కాపురానికి చెందిన మరో యువకుడు సీహెచ్ హరదీప్ (20) కోసం గాలింపు కొనసాగుతోంది. సౌమ్య, అమృత మృతదేహాలను రంపచోడవరం ఏరియా ఆస్పత్రికి తరలించారు. స్నేహితులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మారేడుమిల్లి పర్యాటక ప్రాంతానికి ఏలూరులోని ఆశ్రం కళాశాలలో ఎంబీబీఎస్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న 14 మంది వైద్యవిద్యార్థులు ట్రావెలర్ వాహనంలో ఆదివారం వచ్చారు. మారేడుమిల్లి నుంచి చింతూరు వెళ్లే అంతర్రాష్ట్ర రహదారిలోని 'జలతరంగిణి' జలపాతం వద్దకు చేరుకుని అందులో దిగారు. ఈ క్రమంలో ఒక్కసారిగా భారీవర్షం కురిసింది. జలపాతం ఉధృతి పెరగడంతో అయిదుగురు కొట్టుకుపోయారు. గల్లంతైనవారిలో సౌమ్య, హరదీప్, అమృత, హరిణిప్రియ, గాయత్రి పుష్ప ఉన్నారు. వీరిలో విజయనగరానికి చెందిన హరిణిప్రియ, గాయత్రి పుష్పను ఒడిశా నుంచి విహార-యాత్రకు వచ్చిన ఇద్దరు యువకులు కాపాడి, రంపచోడవరం ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు.. హరిణిప్రియ పరిస్థితి విషమంగా ఉండడంతో రాజమహేంద్రవరం తరలించారు. గల్లంతైన వారికోసం పోలీసులు, సీబీఈటీ సిబ్బంది గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో సోమవారం ఉదయం సౌమ్య, అమృత మృతదేహాలు లభ్యమయ్యాయి. హరదీప్ కోసం గాలింపు కొనసాగుతోంది.

## ఉల్లి ధరలకు చెక్.. బఫర్ స్టాక్ విడుదలకు కేంద్రం నిర్ణయం

### ఉల్లి ధరలను నియంత్రించేందుకు కేంద్రం చర్యలు చేపట్టింది. బఫర్ స్టాక్లో ఉన్న ఉల్లిని విడుదల చేయాలని నిర్ణయించింది.



రిపబ్లిక్ న్యూస్), సెప్టెంబర్ 23. ఉల్లి ధరలను నియంత్రించేందుకు కేంద్రం చర్యలు చేపట్టింది. బఫర్ స్టాక్లో ఉన్న ఉల్లిని విడుదల చేయాలని నిర్ణయించింది.

ఢిల్లీ: దేశంలో ఉల్లి ధరలను నియంత్రించడానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇది వరకే సేకరించి ముందస్తుగా నిల్వ చేసిన (బఫర్ స్టాక్ స్టాక్ను హోల్సేల్ మార్కెట్లోకి విడుదల చేయాలని నిర్ణయించింది. ఉల్లి ఎగుమతులపై ఆంక్షలు తొలగించిన నేపథ్యంలో దేశీయంగా ఉల్లి రిటైల్ ధరలు పెరుగుతుండడంతో కేంద్రం చర్యలు చేపట్టింది. ఢిల్లీతో పాటు మరికొన్ని ప్రధాన నగరాల్లోని హోల్సేల్ మార్కెట్లోకి బఫర్ స్టాక్ను విడుదల చేయాలని నిర్ణయించినట్లు వినియోగదారు వ్యవహారాల మంత్రిత్వ శాఖ కార్యదర్శి నిధి ఖరే సోమవారం

అయితే ఈ విషయాలు గుర్తుంచుకోండి ఈ క్రమంలోనే దేశీయంగా ఉల్లి ధరలు క్రమంగా పెరుగుతున్నాయి. దేశ రాజధాని దిల్లీలో కిలో రూ.55 పలుకుతోంది. ముంబయిలో రూ.58, చైన్నైలో రూ.60 చొప్పున విక్రయిస్తున్నారు. ఇతర ప్రధాన నగరాల్లోనూ ఇదే పరిస్థితి. దీంతో ఉల్లిపై ఆంక్షల ఎత్తివేసినప్పటి నుంచి ఎన్సీసీఎఫ్, నాఫెడ్ ద్వారా దిల్లీ సహా ఇతర రాష్ట్ర రాజధానుల్లో రూ.35కే కిలో చొప్పున మొబైల్ వ్యాన్ల ద్వారా కేజీ ఉల్లిని

పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా రాయితీ ఉల్లిని రిటైల్గా విక్రయించే ఆలోచన చేస్తున్నట్లు చెప్పారు."ఇటీవల ఎగువ-ంతుల సుంకం ఎత్తివేసిన నేపథ్యంలో ఉల్లి ధరలు గుతాయని అంచనా వేస్తున్నాం. దీంతో 4.7 లక్షల టన్నుల బఫర్ స్టాక్ దలకు నిర్ణయించాం. దీంతో పాటు ఖరీఫ్లో పెరిగిన ఉల్లి విస్తీర్ణంతో ఉల్లి ధరలకు కళ్లెం పడుతుందని ఆశిస్తున్నాం" అని పేర్కొన్నారు. ఉల్లి గుమతులపై ఉన్న ఆంక్షలను ఎత్తి-వేస్తూ కేంద్రం పది రోజుల క్రితం నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. టన్నుకు 550 డాలర్లుగా ఉన్న కనీస ఎగుమతి ధరను తొలగించింది. దేశీయంగా ఉల్లి రైతులకు మెరుగైన ధర దక్కాలన్న ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకుంది. మరోవైపు ముడి పామాయిల్, రిఫైన్డ్ సన్ఫ్లవర్ ఆయిల్ దిగుమతులపై సుంకాన్ని పెంచింది.

కేంద్రం విక్రయిస్తోంది. జాతీయ సగటు కంటే ఉల్లి ధర ఎక్కువగా ఉన్న నగరాల్లో రాయితీ ఉల్లి విక్రయాలు చేపట్టనున్నట్లు చెప్పారు. దేశీయంగా రైతులకు రక్షణ కల్పించే ఉద్దేశంతోనే వంట నూనెలపై దిగుమతుల సుంకం పెంచినట్లు తెలిపారు. టమాటా ధరలను ఎప్పటికప్పుడు గమనిస్తున్నామని, అవసరమైతే జోక్యం చేసుకుంటామని పేర్కొన్నారు.

## పక్కన ఖాళీ కుర్చీతో.. సీఎంగా బాధ్యతలు చేపట్టిన ఆతిశీ

### దిల్లీ నూతన సీఎం అతిశీ. తన గురువు అరవింద్ కేజీవాల్పై తనకున్న గౌరవాభిమానాలను ప్రదర్శించారు.



దిల్లీ: (రిపబ్లిక్ న్యూస్), సెప్టెంబర్ 23...నూతన సీఎంగా ఆతిశీ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సమయంలో ఆమె ఆప్ అధినేత అరవింద్ కేజీవాల్ ( పై తనకున్న గౌరవాన్ని చాటుకున్నారు. ఆయన కోసం పక్కన కుర్చీని ఖాళీగా ఉంచి, తాను వేరే సీట్లో కూర్చొని బాధ్యతలు చేపట్టారు.. దీనికి సంబంధించిన దృశ్యాలను ఆప్ ఎక్స్(ట్విటర్) ఖాతాలో షేర్ చేసింది.

అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ రామా-యణంలోని ఓ సందర్భాన్ని ప్రస్తావించారు. "నాకు ప్రస్తుతం భరతుడికి ఎదురైన పరిస్థితే ఉంది. రాముడు వనవాసానికి వెళ్లినప్పుడు.. భరతుడు పాలించాల్సి వచ్చింది. సింహాసనంపై రాముడి పాదుకలు ఉంచి రాజ్యాన్ని ఏలాడు. ఈ కుర్చీ అరవింద్ కేజీవాలే. నాలుగు నెలల తర్వాత జరిగే ఎన్నికల్లో ఢిల్లీలో మళ్లీ ఆయన అధికారాన్ని చేపడతారని విశ్వసిస్తున్నాను. ఆయన తిరిగివచ్చేవరకు ఈ కుర్చీ ఇక్కడే ఉంటుంది" అని ఆతిశీ అన్నారు.

మద్యం కుంభకోణం కేసులో ఆరోపణలు ఎదుర్కొని, జైలుకు వెళ్లి ఇటీవలే విడుదలై వచ్చిన ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజీవాల్ సీఎం పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే తదుపరి ముఖ్యమంత్రిగా అతిశీ పేరును ప్రతిపాదించగా.. ఆప్ ఎమ్మెల్యేలంతా ఏకగ్రీవంగా ఆమోదించారు. దీంతో ప్రభుత్వ ఏర్పాటుకు లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా అంగీకరించడంతో.. రెండు రోజుల క్రితం ప్రమాణస్వీకారం చేశారు. ఆమెతో పాటు తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచిన ముకేశ్ అహ్లావత్, గోపాల్రాయ్, ఇమ్రాన్ హుస్సేన్, కైలాశ్ గహ్లోత్, సౌరబ్ భరద్వాజ్ కేబినెట్ మంత్రులు ప్రమాణం చేశారు.

దీనికిముందు ఆప్ నేత సౌరభ్ భరద్వాజ్ మాట్లాడుతూ.. "దిల్లీ ప్రజలు ఎన్నికల్లో తీర్పు ఇచ్చేవరకు తాను ముఖ్యమంత్రి కుర్చీపై కూర్చోనని కేజీవాల్ అన్నారు. అయితే గత ఎన్నిల్లో ప్రజల తీర్పు మేరకు ఈ ఐదు సంవత్సరాల పాటు ఆ కుర్చీ ఆయనకే చెందుతుంది. వచ్చే ఎన్నికలు జరిగేవరకు మాలో ఒకరు కుర్చీలో కూర్చుంటారు. రాముడు లేనప్పుడు (రామాయణంలో) భరతుడు అయోధ్యను ఎలా పాలించాడో, మాలో ఒకరు దిల్లీకి సీఎంగా ఉంటారు" అని వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే.

## జెత్వానీ కేసు.. రిమాండ్ రిపోర్టులో ఐపీఎస్ల పేర్లు

### ముంబయి నటి కాదంబరి జెత్వాని కేసులో ఏ1 నిందితుడిగా ఉన్న కుక్కల విద్యాసాగర్ రిమాండ్ రిపోర్టును పోలీసులు కోర్టుకు సమర్పించారు.



సీతారామాంజనేయులు   కాంతిరాణా తాతా   విశాల్ గున్ని

ముంబయి (రిపబ్లిక్ న్యూస్), సెప్టెంబర్23. నటి కాదంబరి జెత్వాని కేసులో ఏ1 నిందితుడిగా ఉన్న కుక్కల విద్యాసాగర్ రిమాండ్ రిపోర్టును పోలీసులు కోర్టుకు సమర్పించారు. విజయవాడ: ముంబయి నటి కాదంబరి జెత్వాని కేసులో ఏ1 నిందితుడిగా ఉన్న కుక్కల విద్యాసాగర్ రిమాండ్ రిపోర్టును పోలీసులు కోర్టుకు సమర్పించారు. నిందితులుగా పలువురు ఐపీఎస్ అధికారుల పేర్లను అందులో చేర్చారు. ఏ2గా పీఎస్ఆర్ ఆంజనేయులు, ఏలిగా కాంతిరాణా, ఏ4గా వెస్ట్ జోన్ మాజీ ఏసీపీ హనుమంతరావు, ఏలీ గా ఇబ్రహీంపట్నం మాజీ సీఐ. సత్యనారాయణ, ఏ6గా విశాల్గున్నీ పేర్లు చేర్చారు. ఈ కేసులో ఏపీ ప్రభుత్వం ఇప్పటికే ఐదుగురిని సస్పెండ్ చేసింది. విద్యాసాగర్ కాంతిరాణా, ఆంజనేయులు, విశాల్గున్నీ కుమ్మక్కైనట్లు రిమాండ్ రిపోర్టులో పోలీసులు వెల్లడించారు. కాదంబరి జెత్వానిని అక్రమంగా అరెస్టు చేసినట్లు పేర్కొన్నారు.. విద్యాసాగర్ను డెహ్రాడూన్ నుంచి రైలులో అర్ధరాత్రి తీసుకొచ్చిన పోలీసులు ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్కు తీసుకెళ్లిన సంగతి తెలిసిందే. అక్కడి నుంచి విజయవాడ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి, వైద్య పరీక్షల అనంతరం న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచారు. న్యాయమూర్తి వచ్చే నెల 4 వరకు రిమాండ్ విధించగా.. విజయవాడ సబ్ జైలుకు తరలించార

## ప్రభుత్వ ఉద్యోగాల పేరిట మోసం.. ఒక్కొక్కరి నుంచి రూ.10 లక్షలు వసూలు



అమరావతి : (రిపబ్లిక్ న్యూస్), సెప్టెంబర్ 23 ప్రభుత్వ ఉద్యోగాల పేరిట తమని మోసం చేశారంటూ పలువురు బాధితులు గుంటూరు జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. చిలకలూరిపేటకు చెందిన గుంజి శ్రీనివాసరావు అనే వ్యక్తి హైకోర్టులో, రైల్వేలో అటెండర్ పోస్టులు ఉన్నాయంటూ నమ్మించి ప్రజల నుంచి డబ్బులు వసూలు చేశాడు. అటు ఉద్యోగాలు రాక, ఇటు డబ్బులు తిరిగి ఇవ్వకపోవటంతో నాలుగేళ్ల నుంచి బాధితులు ఇబ్బందులు పడుతున్నారు. వారిలో కొందరు ఈరోజు గుంటూరు జిల్లా ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డేలో అధికారులకు ఫిర్యాదు చేశారు. ఒక్కో ఉద్యోగానికి రూ.9 లక్షల నుంచి రూ.10లక్షల చొప్పున వసూలు చేసినట్లు బాధితులు తెలిపారు. కొందరు పొలాలు అమ్మి, మరికొందరు ఇళ్ల తాకట్టు పెట్టి అప్పులు తెచ్చి డబ్బులు కట్టినట్లు చెప్పారు. తమకు డబ్బులు తిరిగి ఇవ్వకపోగా తమను శ్రీనివాసరావు బెదిరింపులకు గురిచేస్తున్నట్లు బాధితులు వాపోయారు.

## కామన్వెల్త్ మహిళా పార్లమెంటరీ స్టీరింగ్ కమిటీ చైర్ పర్సన్ గా:పురందేశ్వరి

( రిపబ్లిక్ న్యూస్)

బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ ( సిపిఎ) ఇండియా రీజియన్ ప్రతినిధిగా కామన్వెల్త్ మహిళా పార్లమెంటరీ స్టీరింగ్ కమిటీ సభ్యురాలిగా నామినేట్ అయ్యారు. ఈమేరకు లోక్ సభ స్పీకర్ ఓ బిర్లా ఉత్తర్వులు ఇచ్చారు. 2026 చివరి వరకు ఈ నియామకం వర్తిస్తుంది. సిపిఎ ఇండియా రీజియన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యురాలుగానే కాకుండా మహిళా పార్లమెంటేరియన్ల, స్టీరింగ్ కమిటీకి చైర్‌పర్సన్‌గా కూడా ఆమె వ్యవహరిస్తారని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.



## సుప్రీంకోర్టుకు చేరిన తిరుమల లడ్డు వివాదం



అమరావతి సెప్టెంబర్ 23 ( రిపబ్లిక్ న్యూస్): తిరుమల లడ్డూ వివాదం రోజురోజుకు ముదురు తుంది, నెయ్యి కల్తీ, విశ్వాసానికి ప్రతీక అయిన తిరుమల ప్రసాదంలో జంతువుల కొవ్వు కలిపారన్న అభియో గాలు ఇటు ఆంధ్రప్రదేశ్ తోపాటు అటు దేశవ్యా ప్తంగా దుమారం రేపుతు న్నాయి. దీనిపై సమగ్ర విచారణ చేపట్టాలంటూ రాజకీయ నేతలు, ఆధ్యాత్మికవేత్తలు, పలువురు ప్రముఖులు డిమాండ్ చేస్తున్నారు. ఈ క్రమంలోనే తిరుమల లడ్డూ వ్యవహారంలో నిజాలను నిగ్గు తేల్చేందుకు, సమగ్ర విచారణకు సిట్ ఏర్పాటు చేస్తున్నట్లు ఏపీ ప్రభుత్వం కూడా ప్రకటించింది.. ఈ క్రమంలోనే తిరుమల లడ్డూ వివాదం సర్వోన్నత న్యాయస్థానానికి చేరింది.. తిరుమల లడ్డూ వివాదంపై సుప్రీంకోర్టుకు రెండు వేర్వేరు పిటిషన్లు దాఖలయ్యాయి. %దీజీూ% నేత సుబ్రహ్మణ్య స్వామి, %ళజూ% నేత వైవీ సబ్బారెడ్డి సుప్రీం కోర్టును ఆశ్రయించారు. తిరుమల లడ్డూ వ్యవహారంలో సీఎం చంద్రబాబు చేసిన వ్యాఖ్య లపై విచారణ చేయాలని బీజేపీ నేత సుబ్రహ్మణ్య స్వామి విజ్ఞప్తి చేశారు. ఆధారాలు లేకుండా ఆరోపణలు చేశారని.. సుప్రీంకోర్టు పర్యవేక్షణలో దీనిపై విచారణ జరగాలని కోరారు. విచారణ కోసం ఒక కమిటీని ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టులో సుబ్రహ్మణ్యస్వామి పిల్ దాఖలు చేశారు. తిరుమల లడ్డూ వ్యవహారంలో విచారణ కోరుతూ వైసీపీ నేత వైవీ సుబ్బారెడ్డి సైతం సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జి లేదా పుణులతో విచారణ చేయించాలని వైవీ సుబ్బారెడ్డి కోరారు. ఈ పిటీషన్ ను స్వీకరించిన ఏపీ హైకోర్టు విచారణ చేపట్టనుంది.

## 100 ఎకరాల్లో అంతర్జాతీయ న్యాయ కళాశాల: చంద్రబాబు

కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు.



అమరావతి:రిపబ్లిక్ న్యూస్), సెప్టెంబర్ 23. కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. సోమవారం ఆయన న్యాయశాఖపై సమీక్ష నిర్వహించారు. హైకోర్టు బెంచ్ ఏర్పాటు ప్రతిపాదనలను త్వరలోనే కేంద్రానికి పంపనున్నట్లు స్పష్టం చేశారు. మంత్రివర్గ భేటీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపిస్తామన్నారు. అమరావతిలో అంతర్జాతీయ న్యాయ కళాశాల ఏర్పాటుపైనా సీఎం సమీక్ష నిర్వహించారు. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ట్రస్టు ద్వారా 100 ఎకరాల్లో న్యాయకళాశాల ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. జూనియర్ న్యాయవాదులకు నెలకు రూ.10 వేల గౌరవ వేతనం ఇవ్వాలని నిర్ణయించారు. ఈ ప్రక్రియ ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. జూనియర్ న్యాయవాదులకు శిక్షణ అకాడమీ ఏర్పాటుకు కార్యాచరణ సిద్ధం చేయాలన్నారు.అంతకుముందు మైనారిటీ సంక్షేమ శాఖపై ఏపీ సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. మైనార్టీ సంక్షేమ పథకాల పునర్వ్యవస్థీకరణపై చర్చించారు. కడప హజ్ హౌస్, గుంటూరు క్రిస్టియన్భవన్ను పూర్తి చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. నూర్ బాషా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇమామ్లకు రూ.10 వేలు, మౌజన్లకు రూ. 5 వేలు గౌరవ వేతనం ఇవ్వాలని నిర్ణయించారు. మైనార్టీలకు లబ్ది జరిగేలా వక్స్ భూములను అభివృద్ధి చేయాలని అధికారులను ఆదేశించారు.

## సీఎం చంద్రబాబు కీలక ప్రకటన



అమరావతి సెప్టెంబర్ 23( రిపబ్లిక్ న్యూస్):
న్యాయశాఖపై సమీక్షించిన సీఎం చంద్రబాబు కీలక ప్రకటన చేశారు. కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని వెల్లడించారు. త్వరలో మంత్రివర్గ భేటీలో తీర్మానం చేసి కేంద్రానికి ప్రతిపాదనలు పంపుతామని తెలిపారు. అటు అమరావతిలో 100 ఎకరాల్లో ఇంటర్నేషనల్ లా కాలేజీ ఏర్పాటు చేయాలని సీఎం నిర్ణయించారు. జూనియర్ న్యాయవాదులకు రూ. 10వేల గౌరవ వేతనం ఇవ్వాలని ఆదేశించారు

మైనార్టీ సంక్షేమ న్యాయశాఖ లపై సీఎం సమీక్ష
మైనారిటీ సంక్షేమ పథకాల రీస్ట్రక్చర్
కడప హజ్ హౌస్, గుంటూరు క్రిస్టియన్ భవన్ పూర్తి కి సిఎం ఆదేశం
నూర్ బాషా కార్పొరేషన్ ఏర్పాటుకు నిర్ణయం
ఇమామ్ లకు, మౌజన్ లకు రూ.10 వేలు, రూ.5 వేలు గౌరవ వేతనం
మైనారిటీలకు లబ్ధి జరిగేలా వక్ఫ్ భూముల అభివృద్ధి
మైనారిటీ సంక్షేమ శాఖపై రివ్యూలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలు

అమరావతి సెప్టెంబర్ 23.
ముస్లిం మైనారిటీ వర్గాలకు అందే పథకాలను రీస్ట్రక్చర్ చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. గత తెలుగు దేశం ప్రభుత్వంలో ఇచ్చిన పథకాలు, ఎన్నికల్లో ప్రకటించిన హామీల నేపథ్యంలో....ఇప్పుడున్న పరిస్థితులకు అనుగుణంగా పథకాల రూపకల్పన చేయాలని..వీటి కోసం పథకాలను రీ స్ట్రక్చర్ చేయాలని సిఎం ఆదేశించారు. మైనారిటీ సంక్షేమం పై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయడు సచివాలయంలో సమీక్ష చేశారు. రాష్ట్రం లో గత ప్రభుత్వ హయాంలో మైనారిటీ సంక్షేమం తీవ్ర నిర్లక్ష్యానికి గురైన విషయాన్ని వివరిస్తూ... మైనార్టీల సంక్షేమం కోసం చేపట్టాల్సిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై మైనారిటీ సంక్షేమ, న్యాయ శాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ ముఖ్యమంత్రి చంద్రబాబుకు వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్షలో మాట్లాడుతూ ప్రధాన మంత్రి జన్ వికాస్ కార్యక్రమం కింద మంజూరైన రూ.447 కోట్లు కు సంబంధించి పెండింగ్ లో ఉన్న పనులు పూర్తి చెయ్యాలని ఆదేశించారు. తెలుగు దేశం ప్రభుత్వంలో మంజూరై కొంత మేర నిర్మాణాలు జరిగిన షాదీకానాలు, ఇతర నిర్మాణాలు పూర్తి చెయ్యాలని సిఎం ఆదేశించారు. ప్రారంభం కాని పనులను రద్దు చేసి పున సమీక్ష చేయాలని సూచించారు. కడపలో హజ్ హౌస్ కోసం నాడు తెలుగు దేశం ప్రభుత్వం రూ. 24 కోట్లు మంజూరు చేసి అందులో రూ.15 కోట్లు ఖర్చు చేసిందని,80 శాతం నిర్మాణం పూర్తి అయ్యిందని అధికారుల తెలిపారు. ఈ హజ్ హౌస్ నిర్మాణాన్ని సాధ్యమైనంత త్వరగా పూర్తి చెయ్యాలని సిఎం సూచించారు. మైనారిటీ విభాగానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వానికి చెందిన పలు శిక్షణా సంస్థలు ఇక్కడ ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. అలాగే గుంటూరు క్రిస్టియన్ భవన్ కు నాడు తెలుగు దేశం ప్రభుత్వం రూ.16కోట్లు మంజూరు చేయగా 50 శాతం పనులు పూర్తి అయ్యాయని అధికారులు వివరించగాఆ పనులు పూర్తి చెయ్యాలని సిఎం ఆదేశించారు. వక్ఫ్ బోర్డు భూముల సర్వే రెండేళ్లలో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. మైనారిటీలకు ఇచ్చే ఎకనమిక్ సపోర్ట్ స్కీమ్స్ ను రీ స్ట్రక్చర్ చేయాలని సూచించారు. ఇకపోతే వక్ఫ్ బోర్డ్ ల్యాండ్స్ డవల్మెంట్స్ కు అధికారులు ప్రతిపాదించగా సిఎం అంగీకారం తెలిపారు. వక్ఫ్ బోర్డు ల్యాండ్స్ ను అభివృద్ధి చేయాలని అందులో ఆ వర్గానికి చెందిన వారే భాగస్వాములుగా ఉండేలా చూడాలని అన్నారు. వక్ఫ్ బోర్డు కు ఆదాయం తేవడంతో పాటు భూముల అభివృద్ధి ఫలాలు ఆ వర్గానికే అందేలా చూడాలని సూచించారు. అదే విధంగా నూర్ భాషా కార్పొరేషన్ ఏర్పాటుకు సిఎం అంగీకారం తెలిపారు. ప్రభుత్వ శాఖలు మత కార్యక్రమాల్లో అనవసర జోక్యం చేసుకోవద్దని వారి గౌరవాలకు భంగం కలగకుండా ప్రభుత్వ శాఖలు పనిచేయాలని సిఎం సూచించారు. ఇమామ్ లకు, మౌజన్ లకు నెలకు గౌరవ వేతంన కింద రూ.10 వేలు, రూ.5 వేలు ఇస్తామన్న హామీని త్వరల్లో అమల్లోకి తేవాలని అధికారులకు చంద్రబాబు సూచించారు. అర్హత ఉన్న ఇమామ్ లను ప్రభుత్వ ఖాజీలు గా నియమించాలని సిఎం తెలిపారు. మసీదుల నిర్వహణకు రూ. 5 వేలు ఆర్థిక సాయం., విజయవాడ గన్నవరం ఎయిర్పోర్ట్ నుంచి హజ్ యాత్రకు వెళ్లే హజ్ యాత్రికులకు రూ. 1 లక్ష సాయం ఇచ్చే కార్యక్రమాలకు కూడా శ్రీకారం చుట్టాలని సిఎం ఆదేశించారు. క్రిస్టియన్ల కు స్మశాన వాటికలు కేటాయింపు కోసం జిల్లా కలెక్టర్ల ద్వారా ప్రక్రియ మొదలు పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మైనారిటీశాఖ అధికారులు పాల్గొన్నారు.

న్యాయశాఖ పై ముఖ్యమంత్రి సమీక్ష
కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు ప్రతిపాదనలు
100 ఎకరాల్లో అమరావతిలో లీగల్ కాలేజ్
జూనియర్ న్యాయవాదులకు రూ.10 వేల గౌరవ వేతనం
నిందితులకు శిక్ష పడేలా ప్రాసిక్యూషన్ ఉండాలి

## హైదరాబాద్లో ఆర్టీసీ సిబ్బందిపై దాడి.. ఇద్దరిపై కేసు నమోదు

హైదరాబాద్ ఆర్టీసీ ఉద్యోగులపై దాడులు జరుగుతూనే ఉన్నాయి. తాజాగా ఓయూ పీఎస్ పరిధిలో మరో ఘటన చోటు చేసుకుంది.



హైదరాబాద్ :రిపబ్లిక్ న్యూస్), సెప్టెంబర్ 23 నగరంలో ఆర్టీసీ ఉద్యోగులపై దాడులు జరుగుతూనే ఉన్నాయి. తాజాగా అఫ్జల్గాంజ్ నుంచి కుషాయిగూడకు వెళ్తున్న కుషాయిగూడ డిపోనకు చెందిన ఆర్టీసీ డ్రైవర్పై ఇద్దరు వ్యక్తులు దాడికి పాల్పడ్డారు. ఓయూ పీఎస్ పరిధిలో ఈ ఘటన చోటుచేసుకుంది. తమకు దారి ఇవ్వలేదనే కోపంతో దుండగులు బస్సును ఆపి డ్రైవర్పై దాడికి దిగారు. అప్రమత్తమైన డ్రైవర్, కండక్టర్.. దాడికి పాల్పడిన ఆటో ట్రాలీ డ్రైవర్ జాన్ను పట్టుకుని పోలీసులకు అప్పగించారు. మరో వ్యక్తి జగదీశ్ను కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. ఈనెల 20న అఫ్జల్ గంజ్ నుంచి ఘట్కేసర్ వైపు వెళ్తున్న మెట్రో ఎక్స్ప్రెస్ బస్సులో విధులు నిర్వర్తిస్తున్న డ్రైవర్ గణేశ్పై కొంతమంది వ్యక్తులు విచక్షణారహితంగా దాడి చేసి గాయపరిచిన విషయం తెలిసిందే..

## సీఎం చంద్రబాబు కీలకప్రకటన



అమరావతి సెప్టెంబర్ 23( రిపబ్లిక్ న్యూస్):
న్యాయశాఖపై సమీక్షించిన సీఎం చంద్రబాబు కీలక ప్రకటన చేశారు. కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని వెల్లడించారు. త్వరలో మంత్రివర్గ భేటీలో తీర్మానం చేసి కేంద్రానికి ప్రతిపాదనలు పంపుతామని తెలిపారు. అటు అమరావతిలో 100 ఎకరాల్లో ఇంటర్నేషనల్ లా కాలేజీ ఏర్పాటు చేయాలని సీఎం నిర్ణయించారు. జూనియర్ న్యాయవాదులకు రూ. 10వేల గౌరవ వేతనం ఇవ్వాలని ఆదేశించారు.

మైనార్టీ సంక్షేమ న్యాయశాఖ లపై సీఎం సమీక్ష
మైనారిటీ సంక్షేమ పథకాల రీస్ట్రక్చర్
కడప హజ్ హౌస్, గుంటూరు క్రిస్టియన్ భవన్ పూర్తి కి సిఎం ఆదేశం
నూర్ బాషా కార్పొరేషన్ ఏర్పాటుకు నిర్ణయం
ఇమామ్ లకు, మౌజన్ లకు రూ.10 వేలు, రూ.5 వేలు గౌరవ వేతనం
మైనారిటీలకు లబ్ధి జరిగేలా వక్ఫ్ భూముల అభివృద్ధి
మైనారిటీ సంక్షేమ శాఖపై రివ్యూలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలు

అమరావతి సెప్టెంబర్ 23.ముస్లిం మైనారిటీ వర్గాలకు అందే పథకాలను రీస్ట్రక్చర్ చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. గత తెలుగు దేశం ప్రభుత్వంలో ఇచ్చిన పథకాలు, ఎన్నికల్లో ప్రకటించిన హామీల నేపథ్యంలో....ఇప్పుడున్న పరిస్థితులకు అనుగుణంగా పథకాల రూపకల్పన చేయాలని..వీటి కోసం పథకాలను రీ స్ట్రక్చర్ చేయాలని సిఎం ఆదేశించారు. మైనారిటీ సంక్షేమం పై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయడు సచివాలయంలో సమీక్ష చేశారు. రాష్ట్రం లో గత ప్రభుత్వ హయాంలో మైనారిటీ సంక్షేమం తీవ్ర నిర్లక్ష్యానికి గురైన విషయాన్ని వివరిస్తూ... మైనార్టీల సంక్షేమం కోసం చేపట్టాల్సిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై మైనారిటీ సంక్షేమ, న్యాయ శాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ ముఖ్యమంత్రి చంద్రబాబుకు వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్షలో మాట్లాడుతూ ప్రధాన మంత్రి జన్ వికాస్ కార్యక్రమం కింద మంజూరైన రూ.447 కోట్లు కు సంబంధించి పెండింగ్ లో ఉన్న పనులు పూర్తి చెయ్యాలని ఆదేశించారు. తెలుగు దేశం ప్రభుత్వంలో మంజూరై కొంత మేర నిర్మాణాలు జరిగిన షాదీకానాలు, ఇతర నిర్మాణాలు పూర్తి చెయ్యాలని సిఎం ఆదేశించారు. ప్రారంభం కాని పనులను రద్దు చేసి పున సమీక్ష చేయాలని సూచించారు. కడపలో హజ్ హౌస్ కోసం నాడు తెలుగు దేశం ప్రభుత్వం రూ. 24 కోట్లు మంజూరు చేసి అందులో రూ.15 కోట్లు ఖర్చు చేసిందని,80 శాతం నిర్మాణం పూర్తి అయ్యిందని అధికారుల తెలిపారు. ఈ హజ్ హౌస్ నిర్మాణాన్ని సాధ్యమైనంత త్వరగా పూర్తి చెయ్యాలని సిఎం సూచించారు. మైనారిటీ విభాగానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వానికి చెందిన పలు శిక్షణా సంస్థలు ఇక్కడ ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. అలాగే గుంటూరు క్రిస్టియన్ భవన్ కు నాడు తెలుగు దేశం ప్రభుత్వం రూ.16కోట్లు మంజూరు చేయగా 50 శాతం పనులు పూర్తి అయ్యాయని అధికారులు వివరించగాఆ పనులు పూర్తి చెయ్యాలని సిఎం ఆదేశించారు. వక్ఫ్ బోర్డు భూముల సర్వే రెండేళ్లలో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. మైనారిటీలకు ఇచ్చే ఎకనమిక్ సపోర్ట్ స్కీమ్స్ ను రీ స్ట్రక్చర్ చేయాలని సూచించారు. ఇకపోతే వక్ఫ్ బోర్డ్ ల్యాండ్స్ డవల్మెంట్స్ కు అధికారులు ప్రతిపాదించగా సిఎం అంగీకారం తెలిపారు. వక్ఫ్ బోర్డు ల్యాండ్స్ ను అభివృద్ధి చేయాలని అందులో ఆ వర్గానికి చెందిన వారే భాగస్వాములుగా ఉండేలా చూడాలని అన్నారు. వక్ఫ్ బోర్డు కు ఆదాయం తేవడంతో పాటు భూముల అభివృద్ధి ఫలాలు ఆ వర్గానికే అందేలా చూడాలని సూచించారు. అదే విధంగా నూర్ భాషా కార్పొరేషన్ ఏర్పాటుకు సిఎం అంగీకారం తెలిపారు. ప్రభుత్వ శాఖలు మత కార్యక్రమాల్లో అనవసర జోక్యం చేసుకోవద్దని వారి గౌరవాలకు భంగం కలగకుండా ప్రభుత్వ శాఖలు పనిచేయాలని సిఎం సూచించారు. ఇమామ్ లకు, మౌజన్ లకు నెలకు గౌరవ వేతంన కింద రూ.10 వేలు, రూ.5 వేలు ఇస్తామన్న హామీని త్వరల్లో అమల్లోకి తేవాలని అధికారులకు చంద్రబాబు సూచించారు. అర్హత ఉన్న ఇమామ్ లను ప్రభుత్వ ఖాజీలు గా నియమించాలని సిఎం తెలిపారు. మసీదుల నిర్వహణకు రూ. 5 వేలు ఆర్థిక సాయం., విజయవాడ గన్నవరం ఎయిర్పోర్ట్ నుంచి హజ్ యాత్రకు వెళ్లే హజ్ యాత్రికులకు రూ. 1 లక్ష సాయం ఇచ్చే కార్యక్రమాలకు కూడా శ్రీకారం చుట్టాలని సిఎం ఆదేశించారు. క్రిస్టియన్ల కు స్మశాన వాటికలు కేటాయింపు కోసం జిల్లా కలెక్టర్ల ద్వారా ప్రక్రియ మొదలు పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మైనారిటీశాఖ అధికారులు పాల్గొన్నారు.

న్యాయశాఖ పై ముఖ్యమంత్రి సమీక్ష
కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు ప్రతిపాదనలు
100 ఎకరాల్లో అమరావతిలో లీగల్ కాలేజ్
జూనియర్ న్యాయవాదులకు రూ.10 వేల గౌరవ వేతనం
నిందితులకు శిక్ష పడేలా ప్రాసిక్యూషన్ ఉండాలి